శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

కావలి ఎమ్మెస్సార్ డిగ్రీకళాశాల అధ్యాపకురాలు "గుంటుపల్లి"కి అరుదైన గౌరవం..!

శ్రీదేవి రచించిన రెండు ఆంగ్ల పాఠ్యపుస్తకాలను ఎంపికచేసిన రాష్ట్ర ప్రభుత్వం..!!

కావలి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త కావలి పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రి కళాశాల ఆంగ్ల (ఇంగ్లీషు) అధ్యాపకురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరికి అరుదైన గౌరవం లభించింది. ఆమె రచించిన రెండు ఆంగ్ల పాఠ్యపుస్తకాలను ఎ.పి ప్రభుత్వ పౌరగ్రంధాలయశాఖ మంగళవారం ఎంపికచేయడంతో ఆమె కావలి బావుటాను ఎగురవేసినట్లయింది. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎంతో పేరుప్రఖ్యాతులు గడించి అందరి మన్నలను పొందారుకూడా. అటు రాజకీయపరంగా, ఇటు ఉన్నత విద్యావంతురాలుగా, ఆంగ్ల అధ్యాపకురాలుగా, ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలకు ఆమె ఎంతోపేరు తెచ్చారు. శ్రీదేవిచౌదరి రచించిన కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్‌స్కిల్స్, బిజినెస్ కమ్యూనికేషన్ అనే రెండు పుస్తకాలను ఎ.పి ప్రభుత్వ పౌరగ్రంధాలయశాఖ 2022-23 విద్యాసంవత్సరంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఎంపికచేసింది. ఆ సమావేశంలో ఆమోదం పొందిన పుస్తకాల వివరాలను ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 18వ తేది మంగళవారం విడుదలచేసింది. శ్రీదేవిచౌదరి గతంలోనూ అకడమిక్ పుస్తకాలను, నైపుణ్యాభివృద్ధి సంబంధిత పుస్తకాలను, ప్రాంగణ ఎంపికల పుస్తకాలను వెలువరించారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడారు. తాను రచించిన పుస్తకాలను ప్రచురించిన స్పెక్ట్రమ్ పబ్లికేషన్స్ సంస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కావలి ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ టిడిపి కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ప్రిన్సిపాల్ ఉమ, పలువురు అధ్యాపకులు, [illegible]

జిల్లాలో 3 వందల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు - జాయింట్ కలెక్టర్ కార్తిక్

బుచ్చి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త జిల్లాలో మొత్తం 3 వందల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తిక్ తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల రైతు సేవా కేంద్రంలో డిసిఒ గురప్పతో కలిసి ఆయన రైతులతో సమావేశం అయ్యారు. ధాన్యం కొనుగోలులో ఉన్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రైతులు తేమశాతం గురించి ప్రశ్నించారు. మరికొంత మంది రైతులు కల్లాలు లేనందువల్ల ధాన్యం ఆర బోసేందుకు వీలు లేదని అందువల్ల తేమ శాతం తగ్గించాలని కోరారు. మార్చి 15 ప్రాంతంలో ధాన్యం కోతలు ఎక్కువగా వచ్చి ధాన్యం ధరతగ్గిస్తారని రైతులు తెలియజేయగా, రైతులు దళారుల వద్దకు వెళ్ళకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకుంటే మంచి రేటు వస్తుందని తెలిపారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాయశ్చర్ మిషన్లు తప్పకుండా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 3 వందల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం రైతులకు మంచి ధర రావాలని పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని ఆయన పేర్కున్నారు. డిసిఒ గురప్ప,అగ్రికల్చర్ ఏఒ సురేంద్రరెడ్డి, బుచ్చిరూరల్ బ్యాంకు సెక్రటరీ సురేష్‌కుమార్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

గంజాయి రవాణా ముఠా అరెస్ట్

-17 లక్షలు విలువగల 174 కేజీల గంజాయి స్వాధీనం

వెంకటాచలం, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త: గత కొంత కాలంగా జాతీయ రహదారిపై గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారని జిల్లా ఎస్పి కృష్ణ కాంత్‌కి సమాచారం రావడంతో ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ డిఎస్పి గట్టమనేని శ్రీనివాస రావ్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేశారు.18వ తేదీ వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద సిఐ సుబ్బారావు,ఎస్సై ఆంజినేయులు సిబ్బందితో కలిసి తనిఖి చేయుచుండగా నెల్లూరు నుండి గూడూరు వెలుతున్న ఆటో పోలీస్ వాహనాలు చూసి వెనక్కి తిప్పుకొని వెల్తుండగా పోలీసులకు అనుమానం రావడంతో ఆటోను వెంబడించి పట్టుకున్నారు.ఆటోలో 10 ప్యాకెట్లు గంజాయి 174 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఆటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులను విచారించగా గత కొంత కాలంగా అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నట్లు వెల్లడించారు .వివరాలు అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం టి-దాకబండ గ్రాయానికి చెందిన మేదరి బాలకృష్ణ తండ్రివెంకటయ్య,మేదరిరాజి రాజమ్మ ,మయప్ప,ముత్యాలు,దేవమ్మ అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నట్టు విచారణలో వెల్లడయింది.దీంతో వెంకటాచలం పోలీసులు కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేసి నిందితులను కోర్టులో హాజరుపరిచారు.

కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లాసైనిక అధికారి జి.హరికృష్ణ

నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. సూర్యతేజని జిల్లా సైనిక అధికారి జి. హరికృష్ణ బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందుమర్యాద పూర్వకముగా కలిసి పూలమొక్క తోపాటు క్యాలెండర్ అందజేశారు.

అబ్దుల్ అజీజ్‌ను కలిసిన వక్ఫ్‌బోర్డు నూతన సీఈఓ

నెల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త-వైద్యం ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్‌ను నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సీఈఓగా నియమితులైన మొహమ్మద్ అలీ నెల్లూరు నగరంలోని హరినాథపురంలో ఉన్న అబ్దుల్ అజీజ్ నివాసంలో క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఈఓ చైర్మన్‌ను శాలువా బొకే తో సత్కరించారు. అనంతరం వారు పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు.

మార్కెట్ నిర్మాణంతో బుచ్చి పట్టణ ట్రాఫిక్ సమస్యకు చెక్ ఎమ్మెల్యే

బుచ్చి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే చెన్నూరురోడ్డులో ట్రాఫిక్ సమస్య పూర్తిగా తగ్గిపోతుందని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు.గత కొద్ది రోజుల నుండి బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరురోడ్డులో జరుగుతున్న విషయాలపైన ఆమె స్పందించారు. చైర్‌పర్సన్ మోర్లసుప్రజాతో కలిసి చెన్నూరు రోడ్డును పరిశీలించారు. రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులతో ఆమె మాట్లాడారు. ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతు మార్కెట్ విస్తరణలో భాగంగా షాపులు కోల్పోయిన వారికి ఈనెల 25 వ తేది లోపు తాత్కాలిక రేకుల షెడ్లు ఏర్పాటు చేయాలని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజాకు సూచించారు.బుచ్చి బస్టాండ్ సెంటర్‌లో ఉదయం 7 గంటల నుండి 9.30 వరకు ట్రాఫిక్ పూర్తి స్థాయిలో రద్దిగా ఉంటుందని దానిని నియంత్రించాలని కోరగా వెంటనే స్పందించిన ఆమె ఎస్ఐ సంతోష్‌రెడ్డిని అక్కడ మూడు షిఫ్టులుగా కానిస్టేబుల్స్‌ని పెట్టాలని ఆదేశించారు.ఈ విషయం డిఎస్‌పి,సిఐతో కూడా చర్చిస్తానని ఆమె తెలిపారు.పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరత వున్న విషయాన్ని ఆమె దృష్టికి తీసుకొని రాగా జిల్లాఎస్‌పి తో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. చెన్నూరురోడ్డులో ప్రధాన సమస్య ఆటోలు అన్న విషయాన్ని గుర్తించిన ఆమె ఇకపై ఆటోలు గిరిజాహాల్ సెంటర్‌లో ఉండే విధంగా రెండు రోజులలో చర్యలు తీసుకుంటామని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం బాలికల హైస్కూల్ వద్ద ఈవిటిజింగ్ ఎక్కువగా ఉందని చెప్పగా అక్కడ మహిళా కానిస్టేబుల్స్‌ని ఏర్పాటు చేయమని ఎస్ఐని ఆదేశించారు. రోడ్డుపక్కన మార్జిన్ వ్యాపారస్తులు ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్,వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి , టిడిపి టౌన్ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణా,కోడూరు కమలాకర్‌రెడ్డి,వింజం రామానాయుడు,మోర్ల మురళీ, మాజీ ఎంపిటిసి షేక్ ఫర్వీన్,కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, కౌన్సిలర్ అందె ప్రత్యూషా,కౌన్సిలర్ శ్రీదేవి, కౌన్సిలర్ వైష్ణవి, కౌన్సిలర్ రహమత్, టిడిపినాయకులు తాళ్ళ స్వామి,దుగ్గిశెట్టి హరినాథ్, హరిరెడ్డి, పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీని కలిసిన నూతన కమిషనర్ డి .బాలకృష్ణ

బుచ్చి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త నగర పంచాయితీ కమీషనర్‌గా డి.బాలకృష్ణ బుధవారం భాద్యతలు స్వీకరించారు. అ నంతరం ఆయన మర్యాదపూర్వకంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీని కలిశారు.బుచ్చి పట్టణ అభివృద్ధికి సంబందిం చిన ప్రాధమిక విషయాలపై ఆయన చైర్‌పర్సన్‌తో చర్చించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి కూడా కమీషనర్‌ని స్వాగతించారు.

రాష్ట్రస్థాయి తబ్లిగ్ జమాత్ ఇస్తిమాకు విపిఆర్ ఫౌండేషన్ సదుపాయ కల్పన

విపిఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో సిసి కెమెరాలు, వాకిటాకీలు - ఎలక్ట్రిసిటి, ఫైర్, పోలీసు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఇస్తిమా నిర్వహణకు ఆటంకం లేకుండా చూడాలి కోవూరు ఎమ్మెల్యే

కొడవలూరు,(విడవలూరు), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: మండలం చంద్రశేఖరపురం గ్రామ పరిధిలో 22 నుంచి జరగనున్న తబ్లిగ్ జమాత్ రాష్ట్ర స్థాయి ఇస్తిమా ఏర్పాట్లను కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,రాష్ట్రవక్ఫ్ బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పర్వేక్షించారు. రాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు రెండు లక్షలకు పైగా భక్తులు పాల్గొనే ఇస్తిమా గ్రౌండ్ లో టెంట్లు, స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఇస్తిమా నిర్వహణకు సంబంధించి జేసీబీలతో గ్రౌండ్ క్లియరెన్స్, శానిటేషన్, స్నానపా నాదులకు టాంకర్లతో నీటి సరఫరా, లక్షలాది భక్తులకు తాగునీటి బాటిల్స్ అందిస్తూ దైవ కార్యానికి సహాయ సహకారాలందిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్ర శాంతి రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. అనం తరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తబ్లిగ్ జమాత్ రాష్ట్ర స్థాయి ఇస్తిమాను మతాలకతీతమైన శాంతిసభగా అభివర్ణించారు. ఇస్తిమా నిర్వాహ కులతో సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎటు వంటి అసౌకర్యం రాకుండా చూడాలని ఎలక్ట్రిసిటి, ఆర్డబ్ల్యూఎస్, ఫైర్, శానిటేషన్, పోలీస్ వివిధశా ఖల అధికారులను ఆదేశించారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇస్తిమా గ్రౌండ్‌లో ప్రత్యేకంగా ఓ స్టాల్ ఏర్పాటు చేసి భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భద్రతా చర్యలలో భాగంగా విపిఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో సిసి కెమెరాలు, వాకిటాకీలు అందచేస్తున్నట్టు ప్రకటించారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పాటు పాడేది ఒక్క తెలుగుదేశం పార్టే యేనన్నారు. మసీదు ఇమాములకు నెలసరి జీతాలతో పాటు రంజాన్ మాసం సందర్భంగా ప్రార్థనలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజూ ముస్లిం ఉద్యోగులు గంట ముందే ఇళ్లకు వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. ఇస్తిమా నిర్వాహకులకు స్థానిక టిడిపి నాయకులు సహకరించాలని సూచించారు. ప్రయివేట్ ఆసుపత్రులు ముందుకొచ్చి ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సారంగపాణి, సీఐ సురేంద్రబాబు, ఎంపీడీవో సుబ్బారావు, ఎస్సై కోటిరెడ్డి,విద్యుత్ శాఖ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ హరిత, ఇరిగేషన్ ఏఈ సురేష్, పిఆర్ఏ ఈశ్రీని వాసరావు, ఏపీఎం కృష్ణవేణి, వ్యవసాయ అది.కారిని శ్రీలక్ష్మి, ఎంఈఓ వసంతకుమారి,ఫైర్ అది.కారులతో పాటు మైనారిటి నాయకులు జాకీర్ షరీఫ్, ఇంతియాజ్, మదీనా ఇంతియాజ్, సాబీర్. జమీర్, జహంగీర్, స్థానిక టిడిపి నాయకులు సతీష్, కోడూరు కమలాకర్ రెడ్డి, మంగమూరు శ్రీహరి రెడ్డి,అడపాల శ్రీధర్‌రెడ్డి, కరకటమల్లికార్జున్, బోయ పాటి సుధాకర్, కంచర్ల కిషోర్,బడుగు శ్రీనివా సులు, కొండూరు సుధాకర్ రెడ్డి, తువ్వర ప్రవీణ్ కుమార్, బండి కిరణ్ కుమార్, కేతు రమణారెడ్డి, వీఆర్వోలు దాసు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొలపనాయుడుపల్లిలో తెల్లరాయికి రెక్కలువచ్చాయి

ఆరువందల మెట్రిక్ టన్నుల తెల్లరాయి ఓస్‌కాకి చోద్యం మైనింగ్ డిడి

చేజర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త స్టాక్ యార్డులో విలువైన కోటి రూపాయాలుపైన విలువ చేసే తెల్లరాయి ఓష్ కాకి అయిన సంఘటన చేజర్ల మండలం కొలపనాయుడుపల్లి గ్రామంలో శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఎండిఎల్ స్టాక్ పాయింట్‌లో చోటు చేసుకుంది. 6 వందల మెట్రిక్ టన్నుల తెల్లరాయి లారీలలో అక్రమంగా యదేచ్చగా రవాణా జరిగినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. అక్రమ రవాణాను అరికట్టాల్సిన ఓ మండలాధికారి ప్రమేయం సైతం ఇందులో లేకపోలేదని చర్చ కొనసాగుతుంది. ఓ వ్యాపారి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతు కొందరు అధికారులకు భారీగా ముడుపులు చెల్లించి ఈ అక్రమరవాణా సాగించినట్లు సమాచారం. గురు,శుక్రవారాలలో రాత్రి వేళలలో ఈ అక్రమ రవాణా పర్వం కొనసాగిందని తెలుస్తుంది. జిల్లా మైనింగ్ అధికారుల నుండి మండల స్థాయిలోని ఓ అధికారి మరి కొంతమంది వరకు ఇందులో హస్తం ఉందని ఆరోపణలు ఉన్నాయి.స్టాక్ పాయింట్‌లో గతంలో 12 వందల మెట్రిక్ టన్నులు కాగా ప్రస్తుతం స్టాక్ పాయింట్‌లో ఉన్న నిలువ ఎంతో జిల్లా కలెక్టర్ పరిశీలన చేస్తే తప్ప ఈ అక్రమ రవాణా బోగోతం బాహిర్గతం కాదని చర్య సాగుతుంది. అయితే అధికార పక్ష నేతలకు తెలియకుండా ఇంత పెద్ద సాహసానికి పాలుపడుతారా అన్న ప్రశ్నకూడా కొందరు మేదావుల నుండి వినిపిస్తుంది.ఏదిఏమైనా ప్రభుత్వ ఆధాయానికి భారీగా గండికొడుతున్న తెల్లరాయి అక్రమవ్యాపారం పై జిల్లా కలెక్టర్,లేదా రాష్ట్ర మైనింగ్ అధికారులు సమగ్ర విచారణ జరిపితే తప్ప ఈ అక్రమ రవాణా గుట్టు రట్టు కాదని చర్చించుకుంటున్నారు. జిల్లా మైనింగ్ అధికారులు ఇంత జరుగుతున్నా ఎందుకు విచారణ చేయడం లేదు అందులో ఆంతర్యమేమిటో తెలియడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. బుదవారం తెల్లరాయి అక్రమరవాణా జరిగిన విషయంపై ప్రభాతవార్త జిల్లా మైనింగ్ ఇంచార్జి డిప్యూటి కలెక్టర్ బాలాజీ నాయిక్‌ని ఫోన్ ద్వారా వివరణ కోరగా మీటింగ్‌లో ఉన్నానని తరువాత చేస్తానని సమాదానం దాట వేశారు.

సామాజిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించిన ఎమ్మెల్యే

వింజమూరు, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త వింజమూరు సామాజిక ఆ రోగ్య కేంద్రాన్ని ఉదయగిరి ఎమ్మె ల్యే కాకర్ల సురేష్ హాస్పిటల్ చైర్మన్ హోదాలో బుధవారం పరిశీలించా రు. వైద్యశాలలోని అన్ని గదులను పరిశీలించి అన్ని సౌకర్యాలు ఉ న్నాయో లేవని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వైద్యశాల అభివృద్ధికి అన్ని విధాలుగా ప్రభుత్వం తోడు ఉంటుందని, ప్రభుత్వం నుండి వచ్చే నిధులను సక్రమంగా ఉపయోగించుకొని ఆసుపత్రి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలియజేశారు. గతంలో ప్రభుత్వ వైద్యశాల అంటే సరిగా చూడరని అపోహ ఉండేదని, కానీ ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాల ప్రైవేటు వైద్యశాలలకు ధీటుగా సకల సౌకర్యాలు కలిగి ఉన్నాయని రోగులకు మేలైన సౌకర్యం, మెరుగైన వైద్యం అందించబడుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో వైద్యశాలలో ఆధునిక సాంకేతికత కలిగిన పరికరాలు ప్రయోగశాలలు ఉన్నాయని వాటిని రోగులు సద్వినియోగపరుచుకుని ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఆసుపత్రి కమిటీ సభ్యులు నిర్ణయాల ప్రకారం హాస్పిటల్ మౌలిక వసతులకు తీర్మానం చేయడం జరిగిందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు ఉండటం అనేక సౌలభ్యాలు కలిగి మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో రోగులకు వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ హాస్పిటల్‌కి వచ్చి మెరుగైన వైద్య సేవలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. హాస్పిటల్ డీడీఓ కార్తీక్, డాక్టర్ ముష్వీర్, డాక్టర్ మధురెడ్డి, డాక్టర్ అవినాష్, హాస్పిటల్ సిబ్బంది, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు గొంగటి సంపూర్ణ, ఎం.శ్రీనివాసులు నాయుడు, నూతలపాటి జయలక్ష్మి, మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, తెలుగు యువత నాయకులు కోడూరు నాగిరెడ్డి, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, షేక్ మహబూబ్ భాషా, యు.రత్నం, శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ ప్రేమ అభిమానం ఎన్నటికీ మరువం : కోటంరెడ్డి బ్రదర్స్

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త నియోజకవర్గ పరిధిలోని కాకుపల్లి గ్రామంలో 37వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తో కలిసి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. కాకుపల్లి గ్రామంలో ప్రజలు కోటంరెడ్డి బ్రదర్స్‌కి అపూర్వ స్వాగతంపలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు మనల్ని ఆదరించారు. వారి ప్రేమ అభిమానాలు ఎన్నటికీ మరువనని తెలిపారు. నెల్లూరు రూరల్‌లో ఎక్కడా కూడా రాజకీయ కక్ష సాధింపు చర్యలు ఉండవు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలి అంటే మా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలాగా ఉండాలి అనే సగర్వంగా చెప్పుకునేలా నాయకులు కార్యకర్తలతో కలిసి పనిచేస్తామని చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్లి వారితో ఏకాంతంగా మాట్లాడి వారి సమస్యలు వారి ఆకాంక్షలను నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నెరవేరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. నెల్లూరు రూరల్ ప్రజలు గుండెల్లో పెట్టుకొని నన్ను మూడుసార్లు గెలిపించారు.మాపై ఇంకా బాధ్యతపెరిగింది. రెట్టింపుఉత్సాహంతో రాబోయేరోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతామని ప్రజలకు వివరించారు.

వైసిపి నాయకుల కుటుంబాలను పరామర్శించిన మేకపాటి

అనుమన ముద్రంపేట, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఏఎస్‌పేట మండలంలో పలువురు వైసిపి నాయకుల కుటుంబాలను బుధవారం పరామర్శించారు. మండలంలోని హసనాపురం గ్రామంలో ఇటీవల మృతిచెందిన రాజవోలు సొసైటీ మాజీ చైర్మెన్‌కల్లూరు ప్రభాకర్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభాకర్‌రెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తామంతా ఉన్నామన్నారు. మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో వైసిపి నాయకుడు కొల్లా వెంకటేశ్వర్లు ఇటీవల మృతిచెందారు ఆయన కుటుంబ సభ్యులను, కొత్తపల్లి గ్రామంలోని వైసిపి నాయకులు తిప్పిరెడ్డి వెంకటేశ్వర్లు తల్లి మస్తానమ్మ మృతిచెందడంతో వారి కుటుంబసభ్యులను విక్రమ్‌రెడ్డి పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వారికి అండగా ఉంటామన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల కుటుంబాలను పరామర్శిస్తున్న మేకపాటి



మర్రిపాడు, ఫిబ్రవరి19 ,ప్రభాతవార్త: మర్రిపాడు మండలం నందవరం గ్రామంలో ఇటీవల మృతిచెందిన వైసిపి నాయకుల కుటుంబాలను ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. నందవరం సర్పంచ్ గాలి బోయిన సుబ్బమ్మ ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను, అదే గ్రామానికి చెందిన చుండి కృష్ణారెడ్డి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్.టి.ఆర్ నగర్ పార్కులో మౌళిక వసతులు : కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 11 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలోని మూడు జండాల సెంటర్ వద్ద ఉన్న ప్రజాపార్కులో గ్రౌండ్ లెవెలింగ్ పూర్తి చేసి, క్రీడా సామాగ్రి, ఫుట్ పాత్, పచ్చదనం, ఆర్చి నిర్మాణం,పెయింటింగ్,వ్యాయామం పరికరాలు, బెంచీల ఏర్పాటు, మొక్కల పెంపకం తదితర మౌళిక వసతులను కల్పించి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తేవాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. 20 లక్షల రూపాయల నిధులతో పార్కులో అవసరమైన అన్ని వసతులను కల్పించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్, నిర్మలా నగర్, వెంగమాంబ నగర్ 1,2 , ఎస్.వి.జి.ఎస్. కళాశాల మైదానం తదితర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రైను కాలువలలో పూడికతీత పనులు, సిల్టు ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని, రోడ్లపై ఉంచరాదని సూచించారు. ఎస్.వి.జి.ఎస్ కళాశాల సమీపంలోని మేజర్ డ్రైను కాలువను పి.ఎం.ఎక్స్. మిషన్ వాహనం ద్వారా శుభ్రం చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. కళాశాల మైదానం సమీపంలో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న చెత్త ఏరుకునే వృత్తి వారిని గుర్తించిన కమిషనర్ సంబంధిత ఐ.టీ.డీ.ఏ. అధికారులతో మాట్లాడి వారికి ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించాలని అధికారులకు సూచించారు. డ్రైన్ కాలువల సమీపంలోని బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు విపరీతంగా పేరుకుని ఉండటాన్ని గమనించిన కమిషనర్ స్థానిక శానిటేషన్ విభాగం సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైన్ కాలువపై పాడైపోయిన ఐరన్ గ్రిల్స్ తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని, కల్వర్టులు ఉన్న చోట ప్రమాదాలు వాటిల్లకుండా సైడ్ వాల్స్ ఏర్పాటు చేసి డామేజ్ అయి ఉన్న ప్రాంతాలలో మరమ్మతు పనులు చేయించాలని ఆదేశించారు. ఓవర్ హెడ

దాచూరుకు 21న మంత్రి ,ఎమ్మేల్యే రాక

కలువాయి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : మండలంలోని దాచూరు గ్రామానికి ఈ నెల 21 దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ,వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణాలు రానున్నట్లు పార్టీ మండల కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు,గ్రామ సర్పంచ్ రాజుల అనురాధ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పీర్ల సోమయ్య యాదవ్‌లు తెలిపారు.దాచూరులో నూతనంగా నిర్మించిన అమరా వసుందర జ్ఞాపకార్థం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో మంత్రి ఎమ్మేల్యే పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కావునా మండలంలోని టిడిపి ,బిజెపి,జనసేనా పార్టీనాయకులు క్లస్టర్ ఇంచార్జిలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొనాలని వారు కోరారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

కలువాయి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కలువాయి సబ్ బ్రాంచ్ చైర్మన్ జి.పెంచల పుల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. గుణాత్మక విద్యలో భాగంగా మండల స్థాయిలో ఒకటి నుండి 5 వ తరగతి విద్యార్థులకు,6,7,8 తరగతులకు రాత పరీక్షలు నిర్వహించగా ఈకార్యక్రమంలో 17 స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. క్విజ్ పోటీలలో మండల స్థాయి ప్రథమస్థానం మండపరిషత్ ప్రాథమిక పాఠశాల కలువాయి (వెస్టు) ద్వితీయస్థానం,కలువాయి (ఎస్సి) తృతీయస్థానం,తిరుమలపాడు కొత్తూరు సాధించారు. అదే విధంగా వ్రాత పరీక్షలలో ప్రథమస్థానం ,ద్వితీయస్థానం జడ్పి హైస్కూల్ చీపినాపి ,ద్వితీయ స్థానం జడ్పి హైస్కూల్ సాధించారు. గెలుపొందిన వారికి ప్రోత్సహక బహుమతులు అంద´జేశారు. ఈకార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వి.విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంఇఒ జి.శేషగి రిరావు, ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ, ఎస్.జనార్దన్‌రెడ్డి , రెడ్ క్రాస్ వైస్ ప్రెసిడెంట్ కామిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన

ఆత్మకూరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త: ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆత్మకూరు రూరల్ మండలంలోని ఎబిఎంఎంఎస్ నందు సబ్సిడీలోన్స్‌కు దరఖాస్తున్న వారి సంబంధిత ధృవపత్రాలను బ్యాంక్‌మేనేజర్, మండలపరిషత్ సిబ్బంది పరిశీలించారు. ఆత్మకూరు మండలానికి సంబంధించి 200 మంది దరఖాస్తు చేసుకోగా 165మంది దరఖాస్తుదారులు హాజరయ్యారని కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షులు కేతా వేణుగోపాల్‌రెడ్డి, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌శాఖ, స్టేట్ బ్యాంక్ ఆఫ్‌ఇండియా, ఎడిబి శాఖ, యూనియన్ బ్యాంక్ , కెనరాబ్యాంక్, ఎపిజిబి, ఎన్‌డిసిసి, ఆత్మకూరు శాఖల మేనేజర్లు, మండల పరిషత్ పాలనాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుక

కందుకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : చత్రపతి శివరాజ్ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో శ్రీ స్కంద పురి ఉద్యానవనం పక్కన ఉన్న బజరంగీ సెంటర్ వద్ద నుంచి పోస్టాఫీసు సెంటర్ మీదుగా పామూరు రోడ్డు వరకు సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. శివాజీ మహారాజ్ కి జై అంటూ హిందూ బంధువులందరూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుకూరు ఆర్ఎస్ఎస్ ఖండ సంచాలక్ డాక్టర్ తన్నీరు మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఈరోజు సనాతన హిందూ ధర్మం, హిందూ దేవాలయాలు ఉన్నాయంటే అది కేవలం చత్రపతి శివాజీ మహారాజ్ పుణ్యమే అని అన్నారు. మన దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ మన దేశాన్ని ప్రేమించాలని, మన దేశంలో ఉంటూ ఇతర దేశాల్ని ప్రేమించి, మన దేశాన్ని ద్వేషించే వాళ్లు వారికి నచ్చిన దేశాలకు వెళ్లిపోవచ్చు అని డాక్టర్ తన్నీరు మల్లిఖార్జున అన్నారు. ఈ భారీ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న బాలుడు వేసిన శివాజీ వేషం అందరిని ఆకట్టుకుంది. కందుకూరు బీజేపీ నాయకులు, విశ్వహిందూ పరిషత్ కార్యాకర్తలు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, హిందువులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పాలం పిలుస్తోంది

కందుకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : కందుకూరు మండలంలోని కొండముడుసుపాలెం, కంచరగుంట గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సహకారంతో ప్రతి రైతుకి ఒక ప్రత్యేక విశిష్ట సంఖ్య ఇవ్వడం ద్వారా వ్యవసాయాన్ని సులభతరం చేసి పారదర్శకంగా సేవలను అందించడం కోసం చేయబడుతున్న బృహత్కర రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమం అని తెలియజేశారు. కావున రైతులు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి రైతు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, మొబైల్ నెంబరు తీసుకొని ప్రత్యేక పోర్టల్‌లో అన్ని వివరాలు నమోదు చేసుకుని తర్వాత ఒక ప్రత్యేక విశిష్ట సంఖ్య పొందవచ్చని తెలిపారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే వివిధ రకాల పథకాలు, రాయితీలు, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, యంత్ర పరికరాలు, పంటల భీమా, రాయితీలు పొందవచ్చని తెలిపారు. మోపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సెక్రటరీ టి.హరికృష్ణ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేశారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పరిషత్ అధ్యక్షురాలు ఇంటూరి సుశీల, కొండముడుసు పాలెం గ్రామ సర్పంచ్ తుమ్మా కోటేశ్వరమ్మ, ఉప సర్పంచ్ పొడపాటి మహేష్, రెండు గ్రామాల గ్రామ ఉద్యాన, వ్యవసాయ సహాయకులు ఎల్.రమాదేవి, కే.శరత్ కుమార్, ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్ పి.మాధవ, వ్యవసాయ మార్కెట్ యార్డు అసిస్టెంట్ కే.అశోక్, రెండు గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నెల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త-వైద్యం : నెల్లూరు నగరంలోని స్థానిక ట్రంకు రోడ్డు శివాజీ సెంటర్‌లో చత్రపతి శివాజీ మహారాజ్ 496వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానలు బీజేపీ రాష్ట్ర మోర్చాల ఇన్‌ఛార్జీ పుట్టేటి సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. బుధవారం ఫిబ్రవరి 19వ తేదీ భారత మాత ముద్దుబిడ్డ మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని తొలుత మారాట మిత్రమండలి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులతో కలిసి మరాఠా సాంప్రదాయ పూజలు నిర్వహించారు. సురేందర్‌రెడ్డి శివాజీ విగ్రహానికి గజ మాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి, మిడతల రమేష్‌లు మాట్లాడుతూ చప్రతి శివాజీ మహారాజ్ పోరాటమే భారత స్వాతంత్ర సంగ్రామానికి స్ఫూర్తిదాయకమన్నారు. విదేశీ ముష్కరులు భారతదేశాన్ని కొల్లగొడుదుతుంటే తల్లి జిజియా భాయ్ తుల్జాపూర్ భవాని మాత ఆశీస్సులతో వీరోచింతంగా ఎదుర్కొని వారికి సింహ స్వప్నమయ్యారన్నారు. నాలుగేళ్లలో జరిగే ఆయన 500వ జయంతి అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి, వంశీధర్‌రెడ్డి, మారాట మిత్ర మండలి అధ్యక్షులు దేవదాస్ జాదవ్, సందీప్ పాండురంగ, సంఘ సేవకులు ఎన్‌వీ సుబ్బారావు, శివాజీ సెంటర్ ప్రముఖులు కేవీ సుబ్రహ్మణ్యం, పి.సత్య నాగేశ్వరరావు, బీఎస్ రంగరాజన్, మధుసూదన్, బాల సుబ్రహ్మణ్యం, హర్షవర్ధన్, శివాజీ సెంటర్ మిత్రమండలి, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

20 బిసి కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు

బిట్రగుంట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: బోగోలు మండలంలోని బిసి కార్పొరేషన్ కింద వివిధ కేటగిరిలకు చెందిన సామజికవర్గంకు చెందిన లబ్ధిదారులకు ఈనెల 20వ తేదిన ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరుయ్యే వారు తప్పనిసరిగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకురావాలని సూచించారు.

చారిత్రక కట్టడాలు మన వారసత్వ సంపద

ఉదయగిరి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : చారిత్రక నిర్మాణాలు మన దేశ వారసత్వ సంపద అని వాటిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకులు డాక్టర్ వి.మల్లిఖార్జున అన్నారు. కళాశాల విద్యార్థులు బీహార యాత్రలో భాగంగా బుధవారం ఉదయగిరిలో ఉన్న ప్రాచీన చారిత్రక నిర్మాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా చరిత్ర అధ్యాపకులు మల్లిఖార్జున మాట్లాడుతూ 1000 సంవత్సరాల క్రితం నిర్మించిన చారిత్రక నిర్మాణాలు నేటికి చెక్కుచెదరకుండా ఉన్నాయంటే ఆనాటి పూర్వీకుల ఇంజనీరింగ్ అద్భుతమని నిర్మాణాలలో నాణ్యత కారణమని గత చరిత్రకు సాక్షులుగా నిలిచిన ఈ నిర్మాణాలను జాగ్రత్తగా కాపాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్రతి నిర్మాణం దగ్గరకు తీసుకెళ్లి ఆ నిర్మాణం ఏ కాలం నాటిది ఏ రాజు నిర్మించాడు అనే వివరాలు చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నారాయణస్వామి, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు వెంకయ్య గౌడ్, అర్థశాస్త్ర అధ్యాపకులు రేవతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు

ఉదయగిరి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఎంపీడీఓ కార్యాలయం నందు బుధవారం బీసీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బలహీన వర్గాలకు జీవనోపాధి కోసం ప్రభుత్వం సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వ్యక్తిగత వివరాలను సేకరించినందుకు బుధవారం ఉదయగిరి ఎంపీడీఓ అప్పాజీ ఆధ్వర్యంలో శ్రీశక్తి భవనంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ తరుపున 32 మంది దరఖాస్తు చేసుకోగా ఇంటర్వ్యూలకు 196 మంది హాజరైనట్లు తెలిపారు. 126 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

ఉదయగిరి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలోని బుధవారం మాజీ ఎమ్మెల్యే పొన్నిబోయిన చెంచు రామయ్య కుమారుడు చెంచు బాలకృష్ణను ఉత్తమ సర్పంచ్ అవార్డు రావడం వలన ఉదయగిరి మాజీ వర్క్స్ బోర్డు డైరక్టర్ గడియాల్సి ఎస్థాని ఉదయగిరి ఉప సర్పంచ్ ముత్తుజ హుస్సేన్ స్థానిక అరుణ జిరాక్స్ సెంటర్ నందు గురువారం బాలకృష్ణను ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఉత్తమ పంచాయతీ సర్పంచ్ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల ద్వారా అందుకున్నందుకు సంతోషకర విషయమని రాబోయే కాలంలో ఉదయగిరి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో మరెన్నో అవార్డులు సంపాదించాలని కోరారు. ఉదయగిరి ప్రాంత ప్రజలకు పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ మంచి పేరు సంపాదించాడని అలాగే రాబోయే కాలంలో కూడా మంచి పదవులు సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రఫీ, దాదాబాయి, వెంకటస్వామి, సికిందర్, లక్పతి తదితరులు పాల్గొన్నారు.

రుణ దరఖాస్తుల పరిశీలన

వింజమూరు,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : వివిధ కార్పొరేషన్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రాయితీతో స్వయం ఉపాధి కొరకు మంజూరు చేసిన రుణాలకు సంబంధించి దరఖాస్తులను బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వెను కబడిన తరగతుల సంక్షేమ శాఖ, కమ్మ, రెడ్డి, కాపు, ఈబీసీ ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కార్పొరేషన్ ద్వారా ఆర్థిక చేయూత నందిం చేందుకు 44 యూ నిట్లు మంజూరు కాగా 377 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి బ్యాంకర్ల సమక్షంలో లబ్దిదారులను గుర్తించి రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ395జయంతి వేడుకలు

కలిగిరి, పిబ్రవరి19, ప్రభాతవార్త; మాతృభూమి సంరక్షణకోసం అలుపెరుగని పోరాటం నడిపిన పోరాట యోదుడు మరాఠా ధీరుడు చత్రపతి శివాజీమహరాజ్395వ జయంతి సందర్భంగా కలిగిరిలో శివాజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గసబ్యులు నందనవనంర్‌రావు ఆద్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా న్విహిం చారు .ముదుగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు.అనంతరం ఆయాన పోరాట పరిమను వివరిస్తూ శత్రువులగుండెల్లో నిద్రించిన మహాయోదుడు శివాజీ అన్నారు. అలాంటి నాయకుల వీరగాధలుమన భావితరాలకు అందించాలని ప్రతిఒక్కరూ శివాజీ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కలిగిరి మండల టిడిపి పార్టీఅధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి,రజకసంఘంనాయకులు రమణయ్య,బిజెపి టిడిపి, నాయకులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

వివిద కార్పోరేషన్ల ఇంటర్వ్యాలకు 173మంది హాజరు

కలిగిరి,పిబ్రవరి19, ప్రభాతవార్త; ప్రభుత్వం వివిధకార్పోరేషన్లకు వ్యక్తులరుణాలకోసం బుదవారం జరిగిన ఇంటర్వ్యాలకు మొత్తం 173మందిహాజరైనట్లు కలిగిరి యంపిడిఓ ప్రత్యూషతెలిపారు.ప్రభుత్వం బిసి, కాపు, కమ్మ,రెడ్డి,బ్రాహ్మణ, వైశ్య కార్పోరేషన్లకు సంభందించి ఈనెలలోఆన్‌లైన్ అప్లికూషన్లకు దరకాస్తులు స్వీకరించారు.అనంతరం బుదవారం జరిగిన ఇంటర్వ్యాలకు సంభందించి మొత్తం 249మంది అప్లికేషన్లు వేయగా 173మంది హాజరైనట్లు యంపిడిఓ తెలిపారు. ఈఇంటర్వ్యాలకు మొత్తం 6బ్యాంకుల అదికారులు పాల్గొన్నారన్నారు.

విధి నిర్వహణలో అంకితభావం తప్పనిసరి

కోవూరు,ఫిబ్రవరి 19ప్రభాతవార్త : గ్రామ సచివాయాల్లో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్లు వారికి కేటాయించిన విధులు, బాధ్యతలు విషయంలో అంకితభావం తప్పనిసరి అని ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య అన్నారు. కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో బుధవారం ఇందుకూరుపేట, దగదర్తి, తోటపల్లిగూడూ రుకు సంబంధించిన వెల్ఫేర్ అసిస్టె ంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రభుత్వం వారికి ఇచ్చిన జాబ్ చార్ట్ ప్రకారం ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా వారి వారి పరిధిలో విద్యార్థులకు సంబంధించిన ఉపకార వేతనాలకు సంబంధించి ఏమైనా పెండింగ్ ఉంటే వెంటనే వాటిని సకాలంలో క్లియర్ చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసిస్టెంట్ల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో మూడు మండలాల వెల్ఫేర్ అసిస్టెంట్లతో పాటు కార్యాలయ పర్యవేక్షకులు దయాకర్ ఉన్నారు.

వైసిపి పుణ్యమా కోర్టు చుట్టూ ప్రదక్షిణలు

వెంకటాచలం, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త: గత వైసీపీ ప్రభుత్వ ఐదు ఏళ్ల హయాంలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రశ్నించినందుకు అక్రమ కేసులు బణాయించడంతో కోర్టు చుట్టూ ప్రదక్షిణలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ వాపోయారు.సర్వేపల్లి రిజరాయర్ లో వైసీపీ నేత ఆధ్వర్యంలో చెప్పట్టిన అక్రమ గ్రావెల్ తవ్వకాలను ప్రశ్నించినందుకు గుమ్మడి రాజా యాదవ్, కొర్రకూటి రవి నాయుడు, మందల పవన్ కుమార్, లేట్ నలగట్ల సుబ్రమణ్యంలపై ఎస్సి ఎస్టి అట్రాసిటీ, 354 సెక్షన్ల కింద తప్పుడు కేసులు బనాయించారు.అనికేపల్లి గ్రామంలో జరిగిన దేవుడి తిరునాళ్ల సమయంలో చదువుకునే పిల్లలతోపాటు ఉద్యోగుస్తులు మరియు 11 మంది టీడీపీ నేతలు, కార్యకర్తలపై ఎస్సి,ఎస్టి అట్రాసిటీ తప్పుడు కేసులు బనాయించారు.చంద్రబాబు నాయుడు అక్రమ అరుస్టు చేసిన సమయంలో నిరసన తెలుపుతుండగా టిడిపి నేతలపై ఎస్సి ఎస్టి తప్పుడు కేసులు బానాయించారని ఆరోపించారు.2024 లో ఎన్నికల సమయంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేసినందుకు పోలింగ్ రోజున టీడీపీ కార్యకర్తలపై సానుబూతి పరులుపై దౌర్జన్యంగా దాడి చేసి అక్రమ కేసులు బనాయించారన్నారు.అక్రమ కేసుల పుణ్యమా అంటూ ఇప్పుడు దాదాపు 30 మంది టిడిపి కార్యకర్తలు కోర్టు చుట్టూ ప్రదిక్షణలు చేయవలసిన పరిస్థితి ఎర్పడిందని వాపోయారు

సబ్ డివిజన్‌లో క్రాష్ ప్రోగ్రామ్‌పై ప్రత్యేక దృష్టి



కోవూరు,ఫిబ్రవరి 19ప్రభాతవార్త : కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని క్రాష్ ప్రోగ్రామ్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఎం. శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండ లాల్లో 1155 బోర్లు ఉన్నాయన్నారు. ప్రస్తుతం వీటికి సంబంధించి ఈ క్రాష్ ప్రోగ్రామ్‌లో భాగంగా యుద్ధ ప్రాతిపదికన ఎక్కడైనా మరమ్మతులు ఉంటే వాటిని చేయించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా రక్షిత నీటి పథకాలకు క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయించేలా తగు చొరవ తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివజన్ పరిధిలోని ఐదు మండలాల్లో చిన్నారులకు విద్యనందిస్తున్న 70 అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సంబంధించి మరుగుదొడ్లకు గానూ ఇప్పటివరకు 53 చోట్ల పనులు పూర్తికాగా మిగిలిన 17 చోట్ల పనులు సాగుతున్నాయన్నారు. అదేవిధంగా 46 అంగన్‌వాడీ కేంద్రాల్లో వాటర్ పైప్‌లైన్‌కు సంబంధించి మంజూరు కాగా.. 26 చోట్ల పనులు పూర్తి కావడం జరిగిందని, మిగిలిన 20 చోట్ల పనులు సాగుతున్నాయన్నారు. ఇప్పటివరకు పూర్తయిన వాటికి నిధులు కూడా చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పటికే క్రాష్ ప్రోగ్రామ్‌కు సంబంధించి ఐదు మండలాల ఏఈలకు కూడా తగు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణచైతన్య ఉన్నారు.

టీబీ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

కోవూరు,ఫిబ్రవరి 19ప్రభాతవార్త : కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమావేశ మందిం´లో బుధవారం విద్యార్థులకు టీబీ వ్యాధి, అది ఏ విధంగా సంక్రమిస్తుందో అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్ర´మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశలో ఈ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఉచితంగా ఈ వ్యాధికి సంబంధించిన నిర్ధారణ పరీక్షలను సమీపంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంలో గానీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గానీ ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి నివారణకు సంబంధించి ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా ఈ వ్యాధి సోకిన వారికి ప్రతి నెల క్రమం తప్పకుండా బలవర్ధకమైన పౌష్టికాహారం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ బి. నాగరాజు, సూపర్‌వైజర్లు ఎస్‌కే దిలీప్, ఎస్‌కే ఇలియాజ్, ఎస్‌కే రియాజ్‌లు చిన్నారులకు ఈ టీబీ వ్యాధికి సంబంధించిన పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీహరి, ఆరోగ్య పర్యవేక్షకులు టి. హవీల, జి. ప్రయాంక , వై. పుష్ప, కె. చంద్రకిరణ్, శ్రీనివాసులురెడ్డి, రామ్య, రాధిక , ఆశా కార్యకర్తలు ఉన్నారు.

పొదుపు మహిళలు అక్షరాస్యులు కావాలి

కోవూరు,ఫిబ్రవరి 19ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న వీవోఏలు పొదుపు గ్రూపుల్లో మరింత అవగాహన కల్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏపీఎం సుబ్బరాజు అన్నారు. స్థానిక సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా పొదుపు గ్రూపులు తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా చెల్లించడమే కాకుండా వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ప్రతి పొదుపు మహిళ తప్పనిసరిగా అక్షరాస్యులు అయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి జిల్లా అధికారుల ద్వారా వీవోఏలకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజశేఖర్, చైతన్యబాబు, రాము, శోభ, తదితరులు ఉన్నారు.

వంద రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

కోవూరు,ఫిబ్రవరి 19ప్రభాతవార్త : పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమని, దీనికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన వంద రోజుల కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా అమలు చేసేలా సంబంధిత ప్రభుత్వ పాఠ శాలల ప్రధానోఏ¯ాధ్యాయులు, ఉపాధ్యాయులు తగు చొరవ తీసుకోవాలని అజిల్లా ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర నాయక్ అన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు గడువు 30 రోజులు మాత్రమే ఉందని, ఈ రోజుల్లో ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎందుకు ఆ విద్యార్థి డ్రాప్ అవుతున్నారో అనే విషయాలపై కూడా ఉపాధ్యాయులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షలు పూర్తయిన తర్వాత విద్యార్థులకు స

శ్రీ విజయదుర్గ ఆస్థానపీఠంనందు శాంతిహోమం

కావలిరూరల్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం రాజువారిచింతల పాలెంలోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గ ఆస్థాన పీఠంనందు జరిగిన మహాచండీ యాగాన్ని పురస్కరించుకుని ఆస్థానపీఠం వ్యవస్థాపకులు దేవాలయశిల్పి, వాస్తు సిద్ధాంతి శ్రీ పత్రి వీరబ్రహ్మయ్యస్వామి ఆధ్వర్యంలో బుధవారం 16 రోజుల పండుగ సందర్భంగా అమ్మవారికి శాంతిహోమం నిర్వహించడం జరిగింది. శ్రీపత్రి వీరబ్రహ్మ య్యస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ శాంతిహోమం సాంప్రదాయం ప్రకారం అర్చక వేదపండితుల వేద మంత్రాలతో, దంపతులతో నిర్వహించడం జరిగింది. హోమం ఎంతో భక్తిభావం ఉట్టిపడేలా సాగింది. ఈ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మయ్యస్వామి మాట్లాడారు. ఈ హోమం లోకకళ్యాణం, ప్రపంచశాంతి, దేశసౌభాగ్యం, రాష్ట్రాభ్యుదయంకోసం సంకల్పించబడిందని తెలియచేశారు. శ్రీ విజయదుర్గ ఆస్థానపీఠం ఆలయం 1994 నుండి నేటివరకు దైవభక్తిభావం కలిగిన దాతల సహకారంతో ఆలయం ఒకరూపానికి రాగలిగిందని తెలియచేశారు. ఆలయ స్థలదాతలుగా మాజీమంత్రి కలికి యానాదిరెడ్డి, కావలి వెంగళరావునగర్‌వాసులు అళహరి శేఖర్, ప్రసన్న దంపతులు, కావలి పట్టణానికి చెందిన దొడ్ల సదాశివరెడ్డి, ఉషమ్మ దంపతులు సహకరించడం జరిగిందని తెలియచేశారు. మొదటినుండి ఆలయ నిర్మాణానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నెల్లూరు యల్లాయపాలెంకు చెందిన దేవిరెడ్డి సుందరరామిరెడ్డి, బ్రదర్స్, విశ్రాంత ఆర్డీఓ మద్దాలి వెంకటేశ్వరరావులు సహకరించారని తెలియచేశారు. కరోనా సమయంలో అసంపూర్తిగా ఉన్న ఆలయాన్ని కావలి పట్టణానికి చెందిన వేముల సుబ్రహ్మణ్యం, సీతారావమ్మ దంపతుల కుమారుడు, ప్రముఖ రియల్టర్ వేముల చెన్నకేశవనాయుడు ఆలయ పనులన్నీ పూర్తిచేయడం జరిగిందని తెలియచేశారు. ఆలయానికి చుట్టూఉన్న ఫ్లోరింగ్‌ను కూడా ఆయనే పూర్తిచేస్తాడని తెలియచేశారు. ఆలయానికి ఛైర్మన్‌గా వేముల చెన్నకేశవనాయుడు, సభ్యులుగా కేశినేని నాగేశ్వరరావు దంపతులు, బోయపాటి వెంకటేశ్వర్లు దంపతులు, లక్ష్మినర్సయ్య దంపతులు, దొడ్ల సదాశివయ్య దంపతులు, అళహరిశేఖర్ దంపతులను నియమించడం జరిగిందని తెలియచేశారు. ఇంకా అవసరం మేరకు కమిటి సభ్యులను నియమించడం జరుగుతుందని తెలియచేశారు. యాగానికి విచ్చేసిన భక్తులకు భోజనవసతి కల్పించడం జరిగింది.

ఎంతో మహిమాన్వితమైన స్వయంభులింగం "కావలి శివాలయం"



కావలి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త కావలి పట్టణంలో వేంచేసిఉన్న శ్రీదుర్గా-భ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) ఆలయ కుంభమాసతిరునాళ్లు (బ్రహ్మోత్సవాలు) సందర్భంగా విద్యుత్ కటౌట్లతో, విద్యుత్ దీపాలంకరణలతో కావలి శివాలయం అలరారుతుంది. ఎంతో మహిమాన్వితమైన స్వయంభులింగం కావలి శివాలయం. రాచరికపు సాంప్రదాయంతో అతిప్రాచీనమైన శైవక్షేత్రాలలో ఒకటై ఒప్పుచున్న ఈ శివపాదక్షేత్రం. పవిత్ర పినాకిని తీరంనకు ఉత్తరభాగాన తూర్పుసముద్ర సమీపంగా భ్రామరీ ఘట్టమున ఉగ్రలింగం, నర్మదాబాణం స్వరూపుడై చోళ, కాకతీయ, తుళువంశ రాజులనుండి ఈనాటి వరకు వెయ్యిసంవత్సరాల పైబడిన ఆదిశైవాచార్య గురుకుల్ సాంప్రదాయమున కావలి శివాలయంలో శివలింగం, పార్వతీదేవి పూజలు అందుకుంటున్నారు. భక్తుల కోర్కెలు తీర్చడంలో కొంగుబంగారంగా కావలి శివాలయం అలరారుతుంది. ఎంతో మహిమాన్వితుడైన స్వయంభువు, కావలి అతిప్రాచీన నివాసుడైన శ్రీమల్లేశ్వరస్వామివారి మాఘసహితఫాల్గుణమాస వార్షికబ్రహ్మోత్సవాలు ఈ నెల 20వ తేదీనుంచి మార్చి 2వ తేదీవరకు జరుగుతున్నాయి.

సపరివార ఆలయాలు...ఈ ఆలయం మహాప్రాంగణంలో మల్లేశ్వరస్వామివారి సపరివార ఆలయాలుకూడా విద్యుత్ అలంకారాలతో అలరారుతున్నాయి. మహానందీశ్వరుడు (వేద నందిమండపం), సత్యభాస్కర ఆలయం, రాజమహాగణపతి ఆలయం, సప్తమాతృకలు, బ్రహ్మఆలయం, జ్ఞానసరస్వతిఆలయం, షణ్ముఖసుబ్రహ్మణ్యేశ్వర ఆలయం, కేశవస్వామి ఆలయం, రాజదుర్గఆలయం, కాలభైరవఆలయం, నాగసుబ్రహ్మణ్యేశ్వర ఆలయాలు ప్రత్యేకపూజలు అందుకుంటున్నాయి.

-ఉప ఆలయాలు...కావలి శివాలయం ప్రాంగణంలో ఉపఆలయాలు మేధాదక్షిణామూర్తి ఆలయం, నిర్మాణంలో ఉన్న వీరభద్ర ఆలయం, అనంద నటరాజస్వామి ఆలయం, చెంచులక్ష్మి ఆలయం, చండీశ్వర ఆలయం పూజలు అందుకుంటున్నాయి.

-మండపాలు...ఈ ఆలయప్రాంగణంలో నవగ్రహ మండపం, యాగమండపం, పచనమండపం (పోటు), నిర్మాణంలో ఉన్న అలంకార మండపం, వాహనమండపం, స్వామివారి కళ్యాణమండపంలతో కావలి శివాలయం అలరారుతుంది. భక్తుల కొంగుబంగారంగా కోరిన కోర్కెలు తీర్చే శివాలయంగా ప్రసిద్ధి చెందింది. ఆలయానికి పక్కన మహాపుష్కరిణి భక్తులందరిని ఎంతగానో ఆకర్షిస్తుంది. ఈ ఆలయ వంశపారంపర్య అర్చకులుగా ఎఎస్ఆర్ శశిధర్ గురుకుల్ కొనసాగుతున్నారు. 11 రోజులపాటు అంకురార్పణ, ధ్వజారోహణ-శేషసేవ, భృంగీశ్వరసేవ, హంసోత్సవం, మృగరాజసేవ, రావణేశ్వరసేవ, నందిసేవ-మహాశివరాత్రి, కళ్యాణం, ఏనుగుసేవ, రథోత్సవం, చంద్రమండల వాహనసేవ, త్రిశూలస్నానం, వసంతోత్సవం, అశ్వసేవ, తెప్పోత్సవం, ఏకాంతసేవ, పుష్పయాగం, ఊంజలోసేవ, తదితర విశేష వేడుకల్లో భక్తులు పాల్గొని శ్రీదుర్గా-భ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామి కృపకు పాత్రులు కాగలరని వంశపారంపర్య అర్చకులు ఎఎస్ఎస్ శశిధర్ గురుకుల్ తెలిపారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

బుచ్చి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని కాగులుపాడు గ్రామంలో వత్సుసా లైవ్ స్పేస్ వారి భవిష్యనిధి వెంచరల్‌లో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనతని కొనియా డారు. హిందూ సామ్రాజ్యస్థాపకులు చత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాల గురించి ఆయన గొప్పతనం గురించి వివరించారు. బ్రాంచ్ మేనేజర్ శివాజీ, దివ్యా, సిజిఎం అభినవరాజు, కాంచప్రసాద్, విజయ్‌కుమార్, వంశీకృష్ణా, రంగారావు ,వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ అశోక్, కిషోర్, లాలం పెంచలయ్య పాల్గొన్నారు.

విద్యార్థి దశనుండే ఉన్నత స్థాయిని ఎంచుకోండి

కలువాయి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త విద్యార్థులు చిన్న స్థాయి నుండే ఉన్నత స్థాయిని ఎంచుకొని జీవితంలో అంచెలంచలుగా ఎదుగుతు ఉన్నత శిఖాలను అధిరోహించాలని కళాశాల ప్రిన్సిపల్ జి.నరేంద్రకుమార్ అన్నారు. కలువాయిలోని శ్రీ శివ సాయి జూనియర్ కళాశాలలో 33 వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది సరస్వతీ పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి ప్రిన్సిపల్స్ మాట్లాడుతు విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధ కనబరచి జీవితంలో క్రమ శిక్షణతో ముందుకు సాగాలని అదే విధంగా దేశానికి పట్టుకొమ్మలుగా నిలవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ జి నరేంద్రకుమార్, పి.శ్రీనివాసులు, విశ్రాంత మండల విద్యాధికారి బాలకృష్ణారెడ్డి, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పర్వతరెడ్డిచంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త నెల్లూరు సంతపేట రాఘవ కళ్యాణ మండపంలో జరిగిన వైసీపీ యువజన విభాగం నాయకులు దీపు సోదరుడు ఉదయ్ వివాహ వేడుకకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో ఆయనతో కలిసి వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయకృష్ణ రెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

గోపాల్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త నెల్లూరు నవలా కులతోట లోని విద్యావిహార్ స్కూల్ దగ్గర పెద్దలు నావూరు గోపాల్‌రెడ్డి పెద్ద కర్మకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై గోపాల్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ పెర్నెటి కోటేశ్వరరెడ్డి, వైసిపి నాయకులు జనార్ధన్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, శివలంకి సుధీర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

300 మంది అనాథ పిల్లలకు పౌష్టిక ఆహారం

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అన్న మాటలను నిజం చేస్తూ ప్రతినిత్యం నిత్య విద్యార్థుల పదిమందికి ఆదర్శంగా నిలబడుతున్న నిర్మల్ కుమార్ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. అబైడింగ్ హోప్ ట్రస్ట్ డైరెక్టర్, యం. టైటస్ నిర్మల్ కుమార్ 65వ జన్మదినమున 300 మంది అనాథ బాల బాలికలకు, పౌష్టిక ఆహారము, బిస్కట్స్, బుధవారం కొండాయపాలెం లోని ట్రస్ట్ నందు ఇవ్వబడినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి పుట్టిన తరువాత జీవితములో ఇతరులకు సేవ చేస్తూ బ్రతకడం మంచిదని చెప్పారు. దీనిలో సంతృప్తి, సంతోషం, ప్రేమ కనపడుతుంది. మానవ సేవయే మాధవ సేవ అని అన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని చెప్పారు. సార్ప్స్, వియాని హోమ్, ఎస్. ఎస్ మాస్, నవజ్యోతి, హోప్ ఫర్ టుడే, ఆర్గనైజేషన్ నిర్మల్ కుమార్‌ని ఘనంగా సత్కరించారు. అనంతరం 300 మందికి అన్నదాన చేశారు. ఈ కార్యక్రమంలోడేవిడ్ లివింగ్స్టోన్, విలియమ్స్, నికిల్, రూత్ బినోమి, మరియమ్మ, రమా, జోసెఫ్ పాల్గొన్నారు.

అత్యాధునిక వైద్య పరికరాలు పంపిణీ

పొదలకూరు, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త: మండలంలోని మహమ్మదా పురం లోనిప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రభుత్వ వైద్యసేవలను పేదప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్బీఐ రీజనల్ మేనేజర్ (గూడూరు) జీ.అరుణ్ కుమార్, పొదలకూరు మేజర్ పీ.ఎస్ రాజు అన్నారు. బుధవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారముతో మండలంలోని మహమ్మదాపురం పీహెచ్సీకి హైడ్రాలిక్ బెడ్ కాట్ 1, వీల్ చైర్స్ 2, ఆపరేషన్ థియేటర్ టేబుల్ 1, స్టాండింగ్ బిపి ఆపరేటస్ 1, నార్మల్ బెడ్ కాట్స్ 2, రెండు లక్షలు రూపాయల విలువ చేసే అత్యాధునిక వైద్య పరికరాలు అందజేసి, వాటిని పీ.హెచ్.సీ వైద్యులు డా. నరసింహరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆర్.ఎం అరుణ్ కుమార్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో మహమ్మదాపురం పీ.హెచ్.సీకి అత్యాధునిక పరికారాలను అందించిందని, వీటి ద్వారా ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. పేద ప్రజలు ఆరోగ్యకరంగా ఉన్నప్పుడే సమాజం బాగుంటుందన్నారు. దీనిలో తమ ఎస్ బీఐ సంస్థ , తాము భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉందన్నారు. అనంతరం బ్యాంక్ లో ఆర్.ఎం చేతుల మీదుగా ఇద్దరు పేద మహిళలకు కుట్టు మిషన్లు అందించారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు ఎస్.బీ.ఐ మేనేజర్ పీ.ఎస్. రాజు, గూడూరు రీజనల్ హెచ్.ఆర్ మేనేజర్ వివేక్, వైద్యాధికారులు డా.వి. కావ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపా నాయకులకు ప్రగాఢ సానుభూతి : మాజీ మంత్రి

విడవలూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: మండలం ఊటుకూరు పంచాయతీ పల్లెపాలెం గ్రామంనికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు వెయ్యిల వెంకటేశ్వర్లు తల్లి పోలమ్మ ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందింది. మాజీ మంత్రి, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వెంకటేశ్వర్ల కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాటంరెడ్డి నవీన్ రెడ్డి, పొన్నవోలు కృష్ణారెడ్డి, కొండూరు సాగర్ రెడ్డి, కోమట్ల రమణారెడ్డి, కలువ బాల శంకర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బీసీ,కాపు,ఈబీసీ రుణాలు పరిశీలన: ఎంపీడీవో

విడవలూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: మండలంలోని కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులను పరిశీలన చేయడం జరుగుతుందని ఎంపీడీవో నగేష్ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, కాపు, ఈ బీసీ కార్పొరేషన్లకు సబ్సిడీ ఋణములకు దరఖాస్తుదారులకు బ్యాంకు మేనేజర్ల వారిచే ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరిశీలన చేయడం జరుగుతుంది. దరఖాస్తులు హాజరు కావాలని కోరారు.

రుణాల దరఖాస్తులు మొదటి స్పుట్ని

కొడవలూరు,(విడవలూరు), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: మండలంలోని బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు పొందుటకు ఇటీవల 252 మంది దరఖాస్తులు చేయడం జరిగిందని ఎంపీడీవో సుబ్బారావు తెలిపారు. రుణాలు సంబంధించి బ్యాంకు మేనేజర్లతో ఉదయం నుండి దరఖాస్తు దారుల సర్టిఫికేట్లను పూర్తిస్థాయిలో పరిశీలన చేయడం జరిగింది. 252 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన స్పుట్ని లో 194మంది హాజరయ్యారు. మిగిలిన వారికి కూడా గురువారం అవకాశం కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

మెప్మా ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ

ఆత్మకూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డిగ్రీ పూర్తిచేసుకున్న విద్యార్థులకు పలు ఉద్యోగ అవకాశాలు పొందే నైపుణ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ద్వారా శిక్షణ అందించేందుకు సిద్ధం చేశారు. పొదుపు గ్రూపుల్లో ఉండే సభ్యులకు కుటుంబ సభ్యులైన , బంధువులైనా 2021తర్వాత డిగ్రీ పూర్తిచేసుకున్న నిరుద్యోగులకు ఈ శిక్షణా తరగతులు పొందే అవకాశం ఉంటుందని ఆత్మకూరు మెప్మా కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ శిక్షణ ఆన్‌లైన్ ద్వారా ఉంటుందని, ఏడాదిపాటు ఇచ్చే ఈశిక్షణాకాలంలో మొత్తం మూడు విభాగాల ద్వారా వీరికి మూడు శిక్షణా సర్టిఫికేట్లను అందజేస్తారన్నారు. ఈసర్టిఫికేట్ల ద్వారా వివిధ ఉద్యో అవకాశాల్లో ప్రాధాన్యత లభిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఈకార్యక్రమానికి ప్రస్తుతం ఆత్మకూరు మెప్మా కార్యాలయంలో వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. డిగ్రీ పూర్తిచేసుకొని ఈశిక్షణకు ఆసక్తి ఉన్నవారు వారి వివరాలు తెలియజేస్తూ వారిపేరును నమోదు చేసుకుంటే ఆన్‌లైన్ తరగతులు ప్రారంభిస్తామని వారు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

చుంచులూరు ఉపాధ్యాయునికి అరుదైన పురస్కారం

మర్రిపాడు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మున్నెల్లి శివశంకర్యను పిలోమ్‌త్రోపి సొసైటీ ఆఫ్ ఇండియా వారు తెలుగు దేజం అనే జాతీయ పురస్కారానికి ఎంపిక చేశారు. ఆ ఆవార్డును విజయనగర సామ్రాజ్య అధినేత, తెలుగు వల్లభుడు, తెలుగుకవి, ఆంధ్రభోజుడైన శ్రీకృష్ణదేవరాయలవారి 18వ తరం వారసులు రాజమాత లలితారాణి శ్రీరంగదేవరాయలు చేతులు మీదుగా కర్నాటకలోని హింపి (ఆనెగొంది) నందలి రాజమాత స్వగృహంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అద్దంకి రాజయోన ఆధ్వర్యంలో ప్రధానం చేశారు. వీరు రచించిన చారిత్రక గ్రంథాలు , తాళపత్ర గ్రంథ పరిష్కారాలకు , దారపు ప్రతిమలు తయారీ విధానానికి గాను అవార్డుతో సత్కరించినట్లు నిర్వాహకులు తెలిపారు. శివశంకరయ్య రాజమాతకు తానుతయారుచేసిన శ్రీకృష్ణదేవ రాయలు దారపు ప్రతిమను అందించగా ఆసక్తిగా తిలకించి తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. తమ పాఠశాల ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం లభించడం పట్ల చుంచులూరు గ్రామస్తులు, సహచర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

మహాశివరాత్రి కళ్యాణోత్సవానికి మాజీఎమ్మెల్యేకు ఆహ్వానం

ఆత్మకూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలోని తిరునాళ్ళ తిప్పలో ని శ్రీకాశీనాయన ఆశ్రమంలో దుర్గా మల్లీశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 26న జరిగే మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవంలో పాలొనాలని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి నిర్వాహకులు ఆహ్వానపత్రాన్ని అందజేశారు. నెల్లూరులోని మేకపాటి నివాసంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని కలిసిన నిర్వాహకులు శాలువాలతో సత్కరించి శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలనికోరారు. 13 సంవత్సరాల నుండి నిరాటకంగా జరిగే అన్నదానంతో మహర్షులు, అమ్మవార్ల పాదస్పర్శతో పునీతమైన తిరునాళ్ళతిప్ప కాశీనాయన ఆశ్రమంలో అత్యంతవైభవంగా శివపార్వతుల కళ్యాణంజరుగుతుందన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఎంతో విశిష్టంగా నిర్వహించే ఈ కళ్యాణమహోత్సవానికి హాజరవుతానిని విక్రమ్‌రెడ్డి తెలిపారు.

ఆధార్ స్పెషల్ క్యాంప్స్‌ను సద్వినియోగం చేసుకోండి : ఎంపిడిఒ

అనుమసముద్రంపేట, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: ఏఎస్‌పేట మండలంలో 20నుండి25తేదీవరకు ఆధార్ స్పెషల్ క్యాంప్స్‌ను నిర్వహిస్తామని , ఈ క్యాంప్‌లో 0నుండి6సంవత్సరాల పిల్లలకు కొత్తగా ఆధార్‌కార్డు నమోదు చేయడం, ఆధార్‌కార్డులో ఏమైనా మార్పులు, చేర్పులు చేస్తారని ఎంపిడిఒ ప్రసన్నకుమారి తెలిపారు. 20న అనుమసముద్రం, గుడిపాడు, చిరమన, 21న ఏఎస్‌పేట1,2, శ్రీకొలను, రాజవోలు, 22న జమ్మవరం, కె.ఎం.కొండూరు, ఏఎస్‌పేట 1,2, 25న కావలియడవల్లి, చౌటభీమవరం, ఏఎస్‌పేట 1,2 గ్రామ సచివాలయాల్లో ఆధార్ స్పెషల్ క్యాంప్‌లు నిర్వహిస్తారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కోరారు.

పార్కును శుభ్రం చేయాలంటూ వినతి

ఆత్మకూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్‌పల్లి సెంటర్‌లో ఉన్న ఎస్ఎంకెపార్క్ కంపచెట్లు, చెత్తాచెదారం నిండి ఉందని గతంలో ఈపార్క్‌లో యువత ఆటలు ఆడుతూ, వయోవృద్ధులు వాకింగ్ చేస్తుండే వారని అలాంటిది ఈ పార్క్ కంపచెట్లతో నిండిపోయి నిరుపయోగంగా ఉందని సిపిఎం నాయకులు మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. చుట్టూ కోర్టు భవనాలు, ఆర్‌డిఒ కార్యాలయం, తహసిల్దార్‌కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు, ట్రెజరీ , సబ్‌జైలు లాంటి ఎన్నోఆఫీసులు ఉన్న సెంటర్‌లో ఉండే పార్కు ముళ్ళపొదలతో ఉండడం శోచనీయమన్నారు. కావున పార్కును శుభ్రం చేయించాలని కోరారు. లేకుంటే స్థానిక ప్రజల సహకారంతో వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు దేవిడ్‌రాజ్, సందాని, కృష్ణమోహన్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

పద్మావతికి వినతిపత్రం అందించిన ఏపీ ఎస్‌హెచ్‌ఈఎస్ డబ్ల్యూఏ

నెల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త-వైద్యం రాష్ట్ర ప్రజా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరక్టర్ డాక్టర్ పద్మావతిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్టేట్ హెల్త్ ఎడ్యుకేటర్ సర్వీసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకరమణ, రాష్ట్ర జనరల్ సెక్రటరీ చేజర్ల సుధాకరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అనురాధలు బుధవారం విజయవాడ, గొల్లపూడిలో ఉన్న రాష్ట్ర ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ కార్యాల యంలోని ఆమె ఛాంబర్లో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య శాఖ రాష్ట్రంలో జోనల్ వారీగా ఖాళీగా ఉన్న హెల్త్ ఎడ్యుకేటర్ పోస్టులను తక్షణమే పీజీడీహెచ్‌పీ ఈ అర్హతలు పొందిన ఎంపీహెచ్ఎస్, ఎంపీహెచ్ఏల తో భర్తీ చేసేందుకు ఆదేశాలు ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్రంలో జోనల్ వారీగా డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఖాళీగా ఉన్న అదనపు డీఎంహెచ్ఓ పోస్టులు సీనియార్టీ ప్రకారం అర్హులైన హెల్త్ ఎడ్యుకేటర్లతో భర్తీ చేయాలని ఆమెను కోరామని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో రోజు రోజుకు పుట్టుకొస్తున్న కొత్త రకాల వ్యాధులు, సీజనల్ వ్యాధుల నివారణ, నియంత్రణ మరియు నిర్మూలన చర్యలు, ఎన్‌సీడీసీడీ సర్వే నిర్వహణ, మాతా శిశు సంరక్షణ సేవలు గురించి ప్రజలకు అవసరమైన పరిజ్ఞానంతో కూడిన అవగాహన కల్పించుటకు జిల్లా స్థాయిలో మండల స్థాయిలో ఆశా కార్యకర్తలు, గ్రామ, వార్డు సచివాలయం ఆరోగ్య కార్యదర్శులకు ఆరోగ్య కార్యక్రమాలపైన శిక్షణ ఇచ్చుటకు హెల్త్ ఎడ్యుకేటర్లకు అవసరమైన శిక్షణ ఇచ్చి, టీవోటీసీగా నియమించి, డిపార్టుమెంట్‌లో సేవలు వినియోగించుకోవాలన్నారు. సర్వీసులో ఉన్న పీజీడీహెచ్‌పీ ఈ కోర్సు చదివి హెల్త్ ప్రమోటర్స్‌గా ప్రమోషన్‌లేని సీనియర్ ఎంపీహెచ్ఎస్, ఎంపీహెచ్ఏల పరిజ్ఞానాన్ని, సేవలు డిపార్టుమెంట్‌లో ఉపయోగించుకుంటూ వారు పని చేస్తున్న పీహెచ్‌సీలలో అవసరమైన సంఖ్యలో సూపర్‌వైజర్సు లేని చోట్ల తగిన ప్రాధాన్యతనిచ్చి, వారి స్థాయికి తగ్గ బాధ్యతలు, విధులు అప్పగించి, సూపర్‌వైజర్స్ లేని లోటు తీర్చి, పీహెచ్‌సీ స్థాయిలో ఆశా కార్యకర్తలకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాలలో పీహెచ్‌సీ స్థాయిలో నిర్వహించేఅన్ని రకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ఎన్‌సీడీసీడీ సర్వే, ఐఈసీ యాక్టివిఈస్ ఇంప్లిమెంటేషన్లో వీరి పరిజ్ఞానంను సేవలను వినియోగించుకుంటూ డీఎంహెచ్ఓల ద్వారా వైద్య అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చేటట్లు అవసరమైన సూచనలు జారీ చేయాలని పద్మావతికి మా అసోసియేషన్ తరుపున విజ్ఞప్తి చేశామన్నారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు.

నూనె గింజల ఉత్పత్తిపై శిక్షణ అవగాహన

వింజమూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త వింజమూరు మండలంలోని రైతులక

మెగాజాబ్ ఫెయిర్‌లో 26 మంది ఉద్యోగాలకు ఎంపిక

కావలిరూరల్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త : కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో బుధవారం మెగాజాబ్ ఫెయిర్‌ను నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ ఫెయిర్‌లో కూలిమెన్, పేస్‌సెక్టార్స్ ఎంఎన్‌సి కంపెనీలు పాల్గొనడం జరిగింది. ఈ మెగాజాబ్ ఫెయిర్‌లో శ్రీచైతన్య డిగ్రీ కళాశాలకు సంబంధించి డిగ్రీ పూర్తిచేసిన దాదాపు 80 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిలో 26 మంది ఉద్యోగాలకు ఎంపికై నియామక పత్రాలను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ పి.జానకిరాం మాట్లాడారు. తమ కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉన్నతమైన విద్యతోపాటు కళాశాల విద్యార్థులకు, బైటవారిని ఉద్యోగ అవకాశాలు కల్పించడం మా బాధ్యతగా భావించి నిర్వహించడం సంతోషంగా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎఎసి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికాంత్ మాట్లాడారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం మావంతు బాధ్యతగా చేయడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. ఈ సందర్భంగా నియామకపత్రాలు పొందిన వారిని కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎ.మహేష్, కంప్యూటర్ లెక్చరర్ కబీర్, ఫిజికల్ డైరక్టర్ తిరుపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి సాయితేజ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని అభినందించారు.

మద్యం షాపులు వద్దంటు నిరసన

కలువాయి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : మండలకేంద్రమైన కలువాయి గిడ్డంగి వారి వీధి నందు మద్యంషాపు ఏర్పాటును వ్యతిరేఖిస్తు మహిళలు బుధవారం నిరసన తెలిపారు.మా ప్రాంతం నందు నూతనంగా ఏర్పాటు చేయనున్న మద్యం షాపు వల్ల అనేక సమస్యలను ఎదుర్కువలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను మండలస్థాయి జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగిందని వారు తెలిపారు.

సాయికుమార్‌ను పరామర్శించిన స్వచ్ఛందసంస్థ బాధ్యులు

కావలిరూరల్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త : కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి వ్యక్తిగత సహాయకులు మామిడాల సాయికుమార్ సర్వైకల్ శస్త్రచికిత్స జరిగి కావలిలోని వారి స్వగృహంనందు విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా బుధవారం వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాష ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు సాయికుమార్‌ను పరామర్శించి ఆరోగ్యం గురించి విచారించి వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ ఫౌండేషన్ బాధ్యులు ఎంవి ప్రసాదరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.అజిత్‌బాబు, హ్యాపీసేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాష, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, ఆపద్బాంధవ సేవాట్రస్ట్ బాధ్యులు దామ మధుసూధన్‌రావు, జాగో సేవాసంస్థ అధ్యక్షులు జమీర్, ఘంటసాల రామచంద్రయ్య, తదితరులు హాజరై పరామర్శించడం జరిగింది.

కూటమిపాలనలో తాము అనేక ఇబ్బందులకు గురవుతున్నాం

– కాకాణి ముందు గోడు వెల్లబోసుకున్న స్థానికులు
– పొదలకూరు, వెంకటాచలం మండలాల్లో కాకాణి పర్యటన

పొదలకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : కూటమి పాలనలో తాము అనేక ఇబ్బందులు గురవు తున్నామని ప్రజలు తమ గోడు వెల్ల బోసుకుంటున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, కళ్యాణపురం, పొదలకూరు గ్రామాలతో పాటు, వెంకటాచలం మండలం, చవటపాళెం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో రైతుల దగ్గర పొలాలు కొని, లేఔట్లు వేసి తమకు ఇళ్ల ప్లాట్లు కేటాయిస్తే, తెలుగుదేశం పార్టీ వారు దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని బాధితులు వాపోతున్నారన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మంజూరై తమకు వస్తున్న పెన్షన్లను బలవంతంగా నిలిపివేశారంటూ వృద్ధులు ఆవేదన వ్యక్తం చేసారు. రైతులు పండించిన ధాన్యాన్నికి గిట్టుబాటు ధర లేదంటూ రైతులు వాపోతున్నారన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దా తెలుగుదేశం పార్టీ వారు అక్రమంగా ఆక్రమిస్తున్న పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను, వారు ఇళ్లు కట్టుకున్న సరే మన ప్రభుత్వం రాగానే, అసలైన లబ్ధిదారులకు తిరిగి అప్పజెబుతామని భరోసానిచ్చారు. జగనన్న పాలనలో అర్హులందరికీ పార్టీలకతీతంగా పెన్షన్లు పంపిణీ చేస్తే, తెలుగుదేశం పాలనలో ప్రతినెల కోతలు పెట్టడం అలవాటుగా మారిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పుట్టి (850 కేజీలు) ధాన్యం 25 వేల రూపాయలు పలికితే, నేడు 16 వేలకు పడిపోయిందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు చేపట్టకుండా, కేవలం మాటలకే పరిమితమైందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్య పట్ల జగన్మోహన్ రెడ్డి స్పందించి, ఎలా పోరాటం చేస్తున్నారో అదే స్ఫూర్తితో, జిల్లాలో ఎదురయ్యే ప్రతి సమస్య పట్ల ప్రజలకు అండగా నిలిచి పోరాడుతామని ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎటువంటి కష్టం రానివ్వకుండా, నష్టం కలగకుండా అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసానిచ్చారు. కళ్యాణపురం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యత్తపు లక్ష్మణ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించడంతో పాటు, పొదలకూరు మండల కేంద్రంలో ఇటీవల మరణించిన విశ్రాంత ఉపాధ్యాయుడు నరసాపురం సుబ్బయ్య, బెల్లంకొండ ఆదిలక్ష్మమ్మల కుటుంబసభ్యులను, వెంకటాచలం మండలం, నిడిగుంటపాళెం గ్రామానికి చెందిన నెల్లూరు తులసిరామ్ లోక్ నాథ్ సింగ్, చవటపాళెం గ్రామానికి చెందిన తాళ్లపాక నరసయ్య కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు.

నియోజకవర్గంలో విక్రమ్‌రెడ్డి పర్యటన నేడే

ఆత్మకూరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త: ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం ఆత్మకూరు నియోజకవర్గంలో పర్యటిస్తారని ఆత్మకూరు వైసిపి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. మధ్యాహ్నం 4గంటలకు అనంతసాగరం మండలం రేవూపు వైసిపి నాయకులు పాలపాటి నాగార్జునరెడ్డి కుమారుడికి వివాహం కావడంతో నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని, 4.30గంటలకు మండలంలోని బి.అగ్రహారంలో నూతన శ్రీసీతారామలక్ష్మణ ఆలయం, అభయాంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొంటారని, 5గంటలకు ఆత్మకూరు మండలం కరటంపాడులో ఇటీవల మృతిచెందిన ఎంపిటిసి సభ్యులు ఖాసిం, వాలంటీర్‌షేక్ ఖాజారసూల్ కుటుంబాలను పరామర్శిస్తారని, 6గంటలకు ఆత్మకూరు పట్టణంలోని ఎస్ఆర్‌జెడి కళాశాల ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఎంజిఆర్ మెమోరియల్ షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేస్తారని వారు తెలిపారు.

బిసి కార్పోరేషన్ రుణాల దరఖాస్తుల పరిశీలన

మనుబోలు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : మండలకేంద్రమైన మనుబోలు మండల పరిషత్ కార్యాలయంలో బిసి కార్పోరేషన్ రుణాలకు ధరఖాస్తు చేసుకున్న ధరఖాస్తుదారుల ఆదార్,పాన్,రేషన్,కుల దృవీకరణ పత్రాలను ఎంపిడిఒ జలజాక్షి మరియు బ్యాంకు సిబ్బంది బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మనుబోలు మండలంలోని 17 పంచాయితీలకు గాను బిసి కార్పోరేషన్ రుణాల కొరకు 242 ధరఖాస్తులు స్వీకరించడం జరిగింది.మండలానికి సంబందించి మనుబోలు,బద్దివోలు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు,మనుబోలు లోని స్టేట్ బ్యాంకు శాఖలతో అను సంధానం అయి ఈరుణాలు మంజూరు చేయడం జరుగుతుందని వారి కొరకు బ్యాంకు వారి సమక్షంలో దరఖాస్తుదారుల పత్రాలు పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈరుణాలు 3 విభాగాలుగా విభజించడం జరిగిందని అవి మొదటి 2 లక్షలు,రెండోవది 2 లక్షల నుండి 3 లక్షల వరకు, మూడోవది మూడు లక్షల నుండి 5 లక్షల వరకు 50 శాతం సబ్సిడీతో వారి వారి స్వయం ఉపాధీలను బట్టి ఇవ్వడం జరుగుతుందని వారు తెలియజేశారు.సుమారు 150 ధరఖాస్తుల వరకు బుధవారం పరిశీలించడం జరిగిందని నేడు కూడా ఈకార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. ఈకార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి ధరఖాస్తుదారులు వారి వారి పత్రాలతో మనుబోలు ఎంపిడి కార్యాలయానికి రావడం జరిగింది.

జగన్‌పై కేసు నమోదు చేయాలి

– నుడా చైర్మన్ కోటంరెడ్డి డిమాండ్

నెల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త– వైద్యం : జగన్‌మోహన్‌రెడ్డి పోలీసులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని ఆయనపై కేసు నమోదు చేయాలని నెల్లూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటి చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి త్వరలో జైలుకు వెళ్లడం ఖాయమని, ఆ ప్రస్టేషన్లోనే పోలీసులపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. అరాచకాలకు, విధ్వంసాలకు జగన్‌మోహన్‌రెడ్డి బ్రాండ్ అంబాసిడర్ అని ఆయన వ్యాఖ్యానించారు. అధికారం పోయినా, జగన్‌లో ఇంకా అహంకారం తగ్గలేదన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పోలీసు వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి, అదే పోలీసులను అడ్డం పెట్టుకుని రఘురామకృష్ణంరాజును కస్టడిలో చిత్రహింసలు పెట్టలేదా అని కోటంరెడ్డి ప్రశ్నించారు. పోలీసులను ఎలా వాడుకోవాలో, ప్రత్యర్థులను ఎలా అక్రమ కేసులు పెట్టించాలో జగన్ పాలనలో చూశామన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఎప్పుడూ పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయలేదన్నారు. పోలీసు వ్యవస్థ పట్ల, ప్రజా స్వామ్యం పట్ల జగన్‌మోహన్‌రెడ్డికి గౌరవం లేదన్నారు. పోలీసులపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను సుమోటగా స్వీకరించి జగన్‌పై కేసులు నమోదు చేయాలని కోటంరెడ్డిడిమాండ్ చేశారు. దళిత యువకుడు సత్యవర్ధన్‌ను కులం పేరుతో దూషించి, కిడ్నాప్ చేస్తే... ఆకేసులో కూడా అరెస్టు చేయకూడదా అంటూ ప్రశ్నించారు. జైలు పక్షులిద్దరూ ఒకే గూటికి చేరినట్లు వంశీని జగన్ పరామర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారంలోకి వస్తామని జగన్ పగటి కలలు కంటున్నాడని, అధికారంలోకి కాదు.. జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటేసిన జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఆయన బట్టలను ప్రజలు ఎప్పుడో విప్పేశారని, ఆయన పోలీసుల బట్టలు విప్పుతానని వ్యాఖ్యానించడం ఆయన రౌడీయిజానికి నిదర్శనమన్నారు. దేవాలయంలాంటి అసెంబ్లీలో జిప్ విప్పడం, మహిళలను కించపరచడం చేసిన వారికే జైలే గతి అని కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన చంద్రబాబుపై ఆయన సతీమణిపై వంశీ చేసిన వ్యాఖ్యాలను ఇంకా రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదన్నారు. కొడాలి నానికి కూడా చిప్పకూడు తప్పదన్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు జగన్‌మోహన్‌రెడ్డికి లేదని మండిపడ్డాడు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మామిడాల మధు, మాజీ కార్పొరేటర్ పిట్టి సత్య నాగేశ్వరరావు, కువ్వరపు బాలాజీ, షేక్ జహీర్, మొయుద్దిన్, తంబీ సుజన్, షాహిద్, పిరిగల నవీన్, వినుకుల సుధాకర్, టీడీపీ నాయకులు హాజరయ్యారు.

కావలిలోని గాజుల, పూసలవ్యాపారి రమణయ్య నివాసంలో భారీచోరి 7లక్షల రూపాయల నగలు, నగదు చోరి

కావలి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త : కావలి పట్టణం బండ్లవారివీధిలో నివసిస్తున్న గాజుల, పూసలవ్యాపారి చేని వెంకటరమణయ్య నివాసంలో తాళాలు పగులకొట్టి గుర్తుతెలియని దుండగులు దాదాపు 7 లక్షలరూపాయల విలువకలిగిన నగలు, నగదు అపహరించారు. ఇంటికి తాళాలువేసి కుటుంబసభ్యులు ఈ నెల 16వ తేదీ తిరుపతికి వెళ్లారు. తిరిగి మంగళవారం అర్ధరాత్రి ఇంటికివచ్చి చూడగా ఇంటితాళాలు పగులకొట్టి ఉండడం, బీరువాలన్ని తీసిఉండడంతో దొంగలుపడ్డారని భావించారు. వెంటనే వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్‌టౌన్ సిఐ ఫిరోజ్‌ఖాన్, ఎస్ఐ సుమన్, పోలీసుకానిస్టేబుళ్లు సంఘటన ప్రదేశాన్ని బుధవారం పరిశీలించారు. క్లూస్‌టీమ్ బృందం వేలిముద్రలు సేకరించింది. ఇంట్లో ఉన్న రెండు బీరువాలు తెరిచి నగలు, నగదును అపహరించారు. బీరువాల్లో, దేవుడుపటాలవద్ద ఉన్న 76వేల రూపాయల నగదు, 8 సవర్లతూకం కలిగిన రెండుజతల కమ్మలు, చైను, చిన్నచిన్న బంగారు వస్తువులు దుండగులు అపహరించారు. దుండగులు స్క్రూడ్రైవరు, మొద్దుకత్తి సంఘటన ప్రదేశంలో వదిలేశారు. ఈ వార్త దావానలంలా వ్యాపించడంతో పట్టణ ప్రజలు భయకంపితులౌతున్నారు. తాళాలువేస్తే ఆ ఇళ్లు చోరీలకు గురౌతున్నాయి. రాత్రివేళల్లో పోలీసులు గస్తీ తిరగాలని దొంగల ఆటలు కట్టించాలని ప్రజలు కోరుతున్నారు.

ముసునూరులో దగ్ధమైన ఇల్లు

కావలి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త : కావలి పట్టణ ముసునూరు 15వ వార్డులో జనరేటర్ల రిపేర్‌పనులు చేసుకునే దాసరి వెంకటనరసయ్య నివాసంలో ఎ.సి షార్ట్‌సర్క్యూట్‌అయ్యి ఇల్లు దగ్ధమైంది. దాదాపు 17 సవర్ల బంగారు నగలు, 6 లక్షల రూపాయల నగదు, గృహోపకరణాలు అగ్నికి ఆహుతవడంతో కుటుంబ సభ్యులు లబోదిబోమంటున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపుచేశారు. ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టిడిపి లీగల్‌సెల్ కావలినియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల అభివృద్ధికి కృషిచేస్తా : ఎమ్మెల్యే

కావలి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో కావలిని కాస్మొసిటిగా మారుస్తానని, కావలిలో ఉన్న స్వర్ణకారుల అభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని ఎవియస్ కళ్యాణమండపంలో బుధవారం జరిగిన కావలి స్వర్ణకారుల నూతనకమిటి ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే దగుమాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగుమాటికి స్వర్ణకారులు శాలువాలుకప్పి, పుష్పగుచ్చాలు అందచేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్వర్ణకారుల సంఘభవనానికి తనవంతు కృషిచేస్తానన్నారు. తనకోసం ఎన్నికల్లో శ్రమించినవ్యక్తి, నా శిష్యుడు హుస్సేన్ స్వర్ణకారుల సంఘానికి అధ్యక్షుడు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇది పదవికాదు, అలంకరణకాదు, బాధ్యతగా తీసుకుని ముందుకుసాగాలని కమిటిసభ్యులకు అవగాహన కల్పించారు. చంద్రబాబునాయుడు కృషి, సహకారంతో కావలి పట్టణాన్ని కాస్మొసిటిగా అభివృద్ధి చెందుతుందన్నారు. కావలి పట్టణంలో మున్సిపాలిటి ఆధ్వర్యంలో 600 షాపుల నిర్మాణానికి త్వరలో శ్రీకారం చుట్టబోతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ఆర్‌అండ్‌బి అతిథిగృహంముందు షాపుల నిర్మాణాల్లో స్వర్ణకారులకు ప్రాధాన్యతను కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల రాష్ట్రఅధ్యక్షుడు కర్రి వేణుమాధవ్, కావలి పట్టణ స్వర్ణకారసంఘం అధ్యక్షుడు ఎస్‌కె.హుస్సేన్, ఉపాధ్యక్షుడు పి.నటరాజ్‌ఆచారి, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, మహాజనసేన అధ్యక్షుడు చేవూరి సురేంద్ర, ప్రధానకోశాధికారి పి.దస్తగిరి, కోశాధికారి ఎస్‌కె.మహబూబ్‌బాష, కార్యనిర్వాహకఅధికారి ఎస్‌కె.రసూల్, తదితరులు పాల్గొన్నారు.

రెండు లక్షల బీమా చెక్కు అందజేత

నెల్లూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : నెల్లూరు నగరంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఏకే నగర్ శాఖ బుధవారం ఏపీజీబీ ఖాతాదారునికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద మంజూరైన రెండు లక్ష రూపాయలు చెక్కును నామినీకి ఏపీజీబీ రీజనల్ మేనేజర్ టి మోహన్ రెడ్డి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ శాఖ ఖాతాదారులైన నెల్లూరు నగరానికి చెందిన షేక్ కరీమున్నిసా ఇటీవల మృతి చెందడం జరిగింది ఈ నేపథ్యంలో షేక్ కరీమునిస ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద వార్షిక ప్రీమియం 486 రూపాయలు.చెల్లించి నమోదు చేసుకోవడం జరిగింది దీంతో ఈ పథకం కింద మంజూరైన రెండు లక్షల రూపాయలు చెక్కును బుధవారం నామినేకి అందజేయడం జరిగిందన్నారు బ్యాంకులో ఖాతా ఉన్నవారు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద కేవలం సంవత్సరానికి 20 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షల వరకు వారికి ప్రమాద బీమా అందజేయడం జరుగుతుందన్నారు ఈ పథకం కింద ఖాతాదారులు 18 నుండి 70 సంవత్సరాల వయసు గల వారికి వర్తిస్తుందన్నారు అదేవిధంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద వార్షిక ప్రీమియం కేవలం 436 రూపాయలు చెల్లిస్తే వారికి ఏ కారణం చేత మరణించిన రెండు లక్షల వరకు బీమా అందజేయడం జరుగుతుందన్నారు పథకం కింద 18 నుండి 50 సంవత్సరాల లోపు వయసుగల ఖాతాదారులు మాత్రమే అర్హులన్నారు.ఇటువంటి మంచి పథకాలను ఖాతాదారులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు చీఫ్ మేనేజర్ సిహెచ్ ఆంజనేయులు ఏకే నగర్ మేనేజర్ జే వెంకటేష్ సిబ్బంది ఉన్నారు

లబ్దిదారుల పత్రాల నిశిత పరిశీలన

కోవూరు,ఫిబ్రవరి 19ప్రభాతవార్త : కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం బీసీ ఓబీసీల కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాలకు సంబంధించి రుణాలకు గానూ బ్యాంకులకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల సమక్షంలో వారి వరి పత్రాలను నిశిత పరిశీలన చేసే కార్యక్రమాన్ని కోవూరు ఎంపీడీవో శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు ఇటీవల వివిధ పథకాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో నమోదు చేసిన పత్రాలను బ్యాంక్ మేనేజర్ల సమక్షంలో పరిశీలించడం జరిగిందన్నారు. అదేవిధంగా లబ్దిదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన యూనిట్ విలువ తదితర అంశాలను కూడా ఈ సందర్భంగా పరిశీలించి వారి వారి ట్రాక్ రికార్డులను అర్హులైన జాబితాను 10 రోజుల్లో ప్రకటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్లు చరణ్‌కుమార్, విజయ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

పబ్లిక్ హెల్త్ వర్కర్ గా కారుణ్య నియామక ఉత్తర్వులు

నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ వర్కర్ గా పనిచేస్తూ మరణించిన బర్రె యేసు కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే దిశగా కారుణ్య నియామకం ద్వారా అతని కుమారుడు బర్రె చిన్న కు 54 వ డివిజన్ నందు పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులను కేటాయిస్తూ కమిషనర్ యం.సూర్య తేజ ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో బుధవారం ఈ కారుణ్య నియామకం పత్రం బర్రె. చిన్న కమిషనర్ నుంచి అందుకున్నారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. చైతన్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ ప్రయోగ పరీక్షలు

నెల్లూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : విద్య..ఈనెల 5 నుండి 3 విడతలుగా 23 కేంద్రాలలో జరిగిన వొకేషనల్, 10 వ తేదీ నుండి 121 కేంద్రాలలో 2 విడతలుగా నిర్వహించిన జనరల్ సైన్స్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (RIO) డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు ప్రభాతవార్త తో మాట్లాడారు . మార్చి1 వ తేదీ నుండి ప్రారంభం కానున్న థియరీ పబ్లిక్ పరీక్షలకు సన్నాహాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆర్ ఐ ఓ తెలిపారు.ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్ ,నిరంతరం పర్యవేక్షిస్తూ సలహాలు సూచనలు అందించిన జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర రావు, పరీక్షా కేంద్రాల్లో వైద్య సేవలందించిన జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ సుజాత , విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ లకు జిల్లా పరీక్షల కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన జిల్లా పరీక్షల కమిటీ సభ్యులకు, కళాశాల ప్రిన్సిపాళ్ళకు, యాజమాన్యాలకు, చీఫ్ సూపరింటెండెంట్లకు, ఎగ్జామినర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా బుధవారం ఉదయం జరిగిన పరీక్షలకు 375 మంది గాను 06 మంది గైర్హాజరు కాగా 369 మంది హాజరయ్యారని, అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 381 మంది గాను 06 మంది గైర్హాజరు కాగా 375 మంది హాజరయ్యా రన్నారు.

NCC క్యాడెట్‌కు ఘనసన్మానం

నెల్లూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: విద్య నగరంలోని స్థానిక కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలలో బీబీయే రెండో సంవత్సరం చదువుతున్న చెన్నారెడ్డి నితిన్ 2 (A) ఈఏఈ ఎన్ సిసి యూనిట్ నుంచి ఆర్మీవింగ్ లో రిపబ్లిక్ డే క్యాంపును విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా బుధవారం కళా శాలలో ఆ విద్యార్థిని ఘనంగా సత్కరించారు..ఈ సందర్భంగా కృష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి , డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డిలు లెఫ్టెనెంట్ కర్నల్ వి. దినేష్, నితిన్ లను పుష్పగుచాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి కష్టమైన RDC క్యాంపును నితిన్ విజయవంతంగా పూర్తి చేసుకోవడం తమకు గర్వకారణమన్నారు. భవిష్యత్తులో నితిన్ డిఫెన్స్ లో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డిన్లు రామాంజనేయులు రెడ్డి, సుధారాణి, ప్రిన్సిపల్ నాగయ్య, సిబ్బంది నాయబ్ సుబేధార్ తివారి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నారూటే సపరేటు అంటున్న పంచాయితీ కార్యదర్శి గరుడయ్య